01ATP13F_01ATP13F.qxd 13-11-2023 PM 11:31 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 14 నవంబర్ 2023 పేజీలు : 04

అక్రమ కేసులపై కార్యకర్తలు భయపడవద్దు

- ఎన్ని కేసులు పెట్టినా న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుంది
- ఒక మహిళనైన నాపై కూడా అక్రమంగా కేసులు పెట్టారు
- అధికారం వచ్చాక అక్రమ కేసులకు రిటర్నింగ్ గిఫ్ట్ ఉంటుంది
- టిడిపి నాయకులు, కార్యకర్తలకు పరిటాల సునీత భరోసా

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

రామగిరి, నవంబర్ 13 ప్రభాతవార్త

వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వందల మంది టిడిపి కార్యకర్తలు నాయకులపై అక్రమ కేసులు పెట్టారని, అయితే వీటిపై ఎవరు భయపడవద్దని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. ఎన్ని కేసులు పెట్టినా దానికి న్యాయపరంగా పార్టీ అండగా ఉంటుందని ఆమె భరోసా ఇచ్చారు. రామగిరి మండలం, వెంకటాపురంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 2019 నుంచి పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసుల పర్వం ప్రారంభమైందన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో వందలాది మందిపై కేసులు పెట్టారని, కొంత మందిని జైలుకు కూడా పంపించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒక మహిళనైనా నాపై కూడా ఎన్నో కేసులు పెట్టారని సునీత ఫైర్ అయ్యారు. టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టు తరువాత రాప్తాడు నియోజకవర్గంలో కొందరు మహిళలు నిరసనలు తెలియజేస్తే వ ఆటిపై కూడా క ఏసులు పెట్టారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇలాంటి పరిస్థితి ఉందని, కానీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందన్నారు. పార్టీ తరపున ఇప్పటికే చాలా మ ందికి న్యాయ సహాయ అందించడం జరిగింద న్నారు. అయితే, ఇంకా చాలా మంది కార్యకర్తలు అక్రమ కేసులతో ఇబ్బందులకు గురవుతున్నారని, అ టువంటి వారందరికీ పార్టీ మెరుగైన న్యాయ సహాయ అందించేందుకు అదిష్టానం తగు చర్యలు తీసుకుంటుందన్నారు. దీనిపై రాష్ట్రస్థాయిలో పార్లమెంట్ స్థాయిలో న్యాయ నిపుణులతో కమిటీ వేసి, ప్రతి కేసును సమీక్ష జరిపి తగు చర్యలు తీసుకోవాలని పార్టీ నిర్ణయించిందని సునీత అన్నారు. అందుకే నియోజకవర్గంలో 2019 జూన్ నుంచి వకు మన కార్యకర్తలపైగాని, నాయకులపై గాని పెట్టిన అక్రమ క్రిమినల్, సోషల్ మీడియా కేసులు పూర్తి వివరాలు ఒక దరఖాస్తు రూపంలో పార్టీ అధిష్టానానికి పంపుతున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇలా అక్రమ కేసులు ఎదుర్కొంటున్న వారు వాటి వివరాలను పంపాలని ఆమె సూచించారు. నవంబర్ 25వ తేదీలోగా ఈ వివరాలు అందజేయాలని సూచించారు. అలాగే మనపై దాడులు జరిగినప్పుడు మనం చేసిన ఫిర్యాదులు వివరాలు కూడా విడిగా అందజేయాలని సూచించారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కార్యకర్తలపై కేసులు పెట్టి వారిని ఇబ్బందికి గురి చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని సునీత అన్నారు. అందుకే పార్టీ దీనిపై చట్టపరంగా సమీక్ష చేసి అవసరమైన న్యాయ పోరాటం చేయాలని నిర్ణయించిందని చెప్పారు. ప్రతి ఒక్కరూ కేసుల వివరాలను అందజేయాలని కార్యకర్తలు, నాయకులకు విజ్ఞప్తి చేశారు. ఇలాంటి అక్రమ కేసులకు టిడిపి కార్యకర్తలు కానీ యువకులు కానీ బెదిరే పరిస్థితి లేదన్నారు. మనపై పెట్టిన కేసులపై న్యాయ సాయం అందించడమే కాకుండా అధికారంలోకి వచ్చాక వీటికి రిటర్న్ గిఫ్ట్ కూడా కచ్చితంగా ఇస్తామని ఆమె స్పష్టం చేశారు.

బస్సుయాత్రకు భారీ ఏర్పాట్లపై సమావేశం

- హాజరైన జిల్లా అధ్యక్షులు, ఎంపి

ప్రసంగిస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణ

హిందూపురం, నవంబర్ 13 ప్రభాతవార్త

వైసిపి ప్రభుత్వం ఈ నెల 15న సామాజిక సాధికార బస్సుయాత్ర హిందూపురంలో నిర్వహించనున్న నేపథ్యంలో భారీ ఏర్పాట్లపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. సోమవారం స్థానిక ఆ పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ దీపిక వేణు కార్యాలయంలో జరిగిన సమావేశానికి జిల్లా అధ్యక్షులు శంకర్‌నారాయణ, ఎంపి మాధవ్, మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిఎ చంద్రహాస్, ఓఎస్‌డి రాజారెడ్డి హాజరయ్యారు. నియోజకవర్గంలో అన్ని మండలాలు, హిందూపురం పట్టణంలోని అన్ని వార్డుల నుండి భారీగా జనం తరలివచ్చి హాజరయ్యేలా చేయాల్సిన ఏర్పాట్లపై చర్చించారు. ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ వర్గాల అభివృద్ధి కోసం అమలు చేస్తున్న ప్రభుత్వ కార్యక్రమాలపై మరింత చైతన్యం తెచ్చేందుకు చేస్తున్న యాత్ర విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపై వుందని ముఖ్యనాయకులు పేర్కొన్నారు. శ్రీసూగూరు ఆంజనేయస్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి తదుపరి బస్సుయాత్ర ప్రారంభమై అంబేద్కర్ సరి 2ల్‌కు సాయంత్రం చేరుకుంటుందని తదుపరి భారీ బహిరంగసభ వుంటుందన్నారు. 25 వేలకుపైగా జనం సభకు హాజరవుతారని అంచనా వేశారు. సమావేశం అనంతరం ముక్కిడిపేటకు చెందిన 50 మంది టిడిపి కార్యకర్తలు వైసిపిలో చేరారు. తదుపరి జాతీయ 56వ గ్రంథాలయ వారోత్సవ గోడపత్రికలను విడుదల చేశారు. ఈ కార్ యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అద్దులగని, నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, చల్లాపల్లి బాబురెడ్డి, మధుమతిరెడ్డి, కొల్లకుంట ఆనంద్‌రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కొటిపి హనుమంతరెడ్డి, మున్సిపల్‌చైర్‌పర్సన్ ఇంద్రజ, వైస్‌చైర్మన్లు బలరామిరెడ్డి, జబీవుల్లా, జేసిఎస్ జిల్లా అధ్యక్షులు మారుతిరెడ్డి, కౌన్సిలర్లు శివకుమార్, జయప్ప, ఆసిఫుల్ల, రామచంద్ర, నాయకులు నక్కలపల్లి శ్రీరామరెడ్డి, ఆర్‌కె ఖలీల్, నాగమణి, పార్టీ కన్వీనర్లు సిపిసి సాదిక్, బెల్లం నరేష్, రాము, నారాయణస్వామి, ప్రభాకర్‌రెడ్డి, కాణిపాకం ఆలయం సభ్యులు రవీంద్రుడు, డైరెక్టర్ బెస్త లక్ష్మినారాయణ, ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పంచులు, ఎంపిటిసిలు, తదితరులు హాజరయ్యారు.

హాజరైన కన్వీనర్లు, ప్రజాప్రతినిధులు

గంటల వ్యవధిలో చిన్నారి కిడ్నాప్ కేసును ఛేధించిన పోలీసులు

పుట్టపర్తి, నవంబర్ 13, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో శనివారం రాత్రి కిడ్నాప్‌కు గురైన చిన్నారిని పుట్టపర్తి పోలీసులు గంటల వ్యవధిలో ఛేధించి చిన్నారిని ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఆమె తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన చోటు చేసుకుంది. ఈ మేరకు ఆదివారం ఎస్‌పి క్యాంప్ కార్యాలయం నందు ఎస్‌పి వివరాల వెల్లడిస్తూ పుట్టపర్తిలోని మోర్ సూపర్‌మార్కెట్ సమీపంలో ఆడుకుంటున్న చిన్నారి లక్షత(5)ను సాయికుమార్ అనే యువకుడు కిడ్నాప్ చేశాడు. చాక్లెట్లు, టపాసులు కొనిస్తానని మాయమాటలు చెప్పి పాపను తీసుకెళ్ళడం జరిగింది. దీంతో పాప కనబడకపోవడంతో తల్లిదండ్రులు గిరినాయక్, అరుణాబాయిలు చుట్టుప్రక్కల గాయాలించి భాయాందోళనతో పుట్టపర్తి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి పట్టపర్తి డిఎస్‌పి వాసుదేవన్, సిఐ కొండారెడ్డి, ఎస్‌ఐ వీరేశులులకు ఆదేశాలు ఇవ్వడంతో వారు ఛాలెంజింగ్‌గా తీసుకొని స్థానిక యువకులను కలుపుకొని గాలింపుచర్యలు చేపట్టారు. ఈ క్రమంలో నిందితుడు దిక్కుతెలియక చిన్నారిని ప్రశాంతి నిలయం సమీపంలో వదిలిపెట్టి వెళ్ళడంతో తెల్లవారుజామున పాపను గుర్తించి పోలీసులు చిన్నారిని సురక్షితంగా తీసుకువచ్చారు. దీంతో ఆ చిన్నారిని ఎస్‌పి సమక్షంలో తల్లిదండ్రులకు అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ, చిన్నారి కిడ్నాప్ అయిన విషయాన్ని తెలుసుకున్న వెంటనే రెండు జిల్లాలో పోలీసులను అప్రమత్తం చేశామని, దీనికతోడు స్థానిక యువకులు, పోలీసుల సహాయంతో పట్టణలో అణువణువుగా గాలింపు చర్యలు చేపట్టి పాపను సురక్షితంగా పట్టుకోగలిగినట్లు ఎస్‌పి వెల్లడించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలని ఎస్‌పి సూచించారు. చిన్నారి కేసులో చాకచక్యంగా వ్యవహరించిన డిఎస్‌పి వాసుదేవన్, సిఐ కొండారెడ్డి, ఎస్‌ఐ వీరేష్‌లతో పాటు యువకులను ఎస్‌పి అభినిందించారు. తమ పాప తప్పిపోయిన వివిషయాన్ని సిసి ఫుటేజి ఆధారంగా గుర్తించామని, పాపను స్థానికులతో పాటు పోలీసులు రాత్రి అంతా గాలించి రక్షించి తమకు అప్పగించినందుకు ఎస్‌పి, పోలీసులు, యువకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

తప్పిపోయిన చిన్నారితో ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

కేసు వివరాలను వెల్లడిస్తున్న ఎస్‌పి

విద్యార్థులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యహరించిన ఓడీసి పోలీసులు

- అభినందనలు తెలియచేసిన ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి

తప్పిపోయిన విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగిస్తున్న ఎస్పీ

ఓబుళదేవరచెరువు, నవంబర్ 13, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఒ ప్రైవేటు పాఠశాలకు చెందిన పదవతరగతి విద్యార్థులు తప్పిన పోయిన కేసులో విద్యార్థులను పట్టుకోవడంలో ఓడీచెరువు పోలీసులు చాకచక్యంగా వ్యవహరించారు. ఇందుకు సంబంధించి సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్సై మల్లికార్జునరెడ్డి సోమవారం విలేకరులతో మాట్లాడుతూ....కదిరికి చెందిన తలుపుల షేక్ మహమ్మద్ సఫాన్, దిగువపల్లికి చెందిన కుంచపు గణేష్‌లు ఓడిసిలోని ఒ ప్రైవేటు పాఠశాలలో పదవతరగతి చదువుతున్నారన్నారు. నవంబర్ 6వ తేదీన పాఠశాల నుండి వివిధ కారణాలు చూపి బయటికి వెళ్లి తిరిగి రాకపోవడంతో ప్రధానోపాధ్యాయుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. పుట్టపర్తి డిఎస్పీ వాసుదేవన్ ఆధ్వర్యంలో సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్సై బి మల్లికార్జునరెడ్డి ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. వివిధ ప్రాంతాల్లో సిసి టివి ఫుటేజ్‌లను పరిశీలించి, విద్యార్థుల అచూకీ కోసం రైల్వేస్టేషన్, బస్టాండ్‌లలో లుక్‌అవుట్ నోటీసులు అంటించామన్నారు. సాంకేతిక సహకారం మరియు స్థానికులు సమాచారంతో శుక్రవారం రాత్రి బెంగళూరు శివాజీ నగర్‌లో విద్యార్థులు ఉన్నట్లు సమాచారంతో పాఠశాల యాజమన్యం, విద్యార్థుల తల్లిదండ్రులతో వెళ్లి పిల్లలను తీసుకువచ్చి ఎస్పీ ఎస్వీ మాధవరెడ్డి ఎదుట ఆదివారం హజరు పరచినట్లు ఎస్సై తెలిపారు. తప్పిపోయిన విద్యార్థులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానంతో సమయస్ఫూర్తిగా వ్యహరించిన సిఐ రాజేంద్రనాథ్ యాదవ్, ఎస్సై మల్లికార్జునరెడ్డి సిబ్బంది ఎఎస్సై రమణారెడ్డి, కానిస్టేబుళ్ళు ప్రతాప్, లోకేష్, హోంగార్డు సదాశివారెడ్డిలను ఎస్పీ ఎస్వి మాధవరెడ్డి ప్రత్యేక అభినందించారు.

నియోజకవర్గానికి వైకాపా చేసింది శూన్యం

- వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అదరించండి - విలేకర్ల సమావేశంలో మాజీ రాజ్య సభ సభ్యులు తులసిరెడ్డి

కదిరి, నవంబర్ 13 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం నియోజకవర్గానికి చేసింది శూన్యమని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ రాజ్య సభ సభ్యులు తులసిరెడ్డి తెలిపారు. ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షానవాజ్ నివాసంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని సమస్యలను టిడిపి, వైకాపా పార్టీలు పట్టించుకోలేదని వారి తీరుపట్ల ప్రజలు విసిగిపోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అభ్యర్థిని ఆశీర్వదించాలని కోరారు. కేంద్ర రాష్ట్రాల పనితీరు అద్వానంగా ఉందని వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షానవాజ్, అమీర్‌సాబ్, అష్రాఫ్, మునికుమార్, హైదర్‌వలి, షౌకత్, షబ్బీర్, ఇర్ఫాన్, బాబాజీ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసిరెడ్డి →

నాడు రాయితీతో రైతులకు రథాలు..

నేడు వైసీపీ మోసపూరిత హామీలు.. సెల్ఫీ ఛాలెంజీలో మాజీ మంత్రి కాలవ

సెల్ఫీ చాలెంజీలో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

రాయదుర్గం, నవంబర్ 13 ప్రభాతవార్త

తెలుగుదేశం పాలనలో వ్యవసాయాన్ని యాంత్రీకరించాలన్న సదాలోచనతో చంద్రబాబు హయాంలో సబ్సిడీతో ట్రాక్టర్లను అందించాలమని మాజీమంత్రి, టిడిపి పోలీట్‌బ్యూరో సభ్యులు కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50వారాల సెల్ఫీఛాలెంజీలో భాగంగా గుమ్మఘట్ట మండలంలోని గోనబావి గ్రామంలో టిడిపి పాలనలో రైతులకు రాయితీపై మంజూరుచేసిన ట్రాక్టర్ల వద్ద సోమవారం ఆయన 31వ సెల్ఫీ విడియోను విడుదల చేశారు. రాయదుర్గం నియోజకవర్గంలో రైతు రథం పథకం ద్వారా దాదాపు 200 మంది రైతులకు ట్రాక్టర్లు పంపిణీ చేశామన్నారు. ఒక్కో ట్రాక్టర్ పైన రూ.1.50లక్షల సబ్సిడితో దాదాపుగా రూ.3కోటన్ల సహాయం అందించామన్నారు. ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి నాల్గున్నర ఏళ్లలో ఎంతమందికి సబ్సిడి ట్రాక్టర్లను చెల్లించాడో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అన్నదాతను ఆదుకోవాలనే శ్రద్ధ, రైతుకు చేదోడు వాదోడుగా నిలవాలన్న ఆతృత వైసీపీ ప్రభుత్వానికి లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతుకు అందించిన రాయితీ పథకాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దుచేసి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేస్తోందన్నారు. రైతు వ్యతిరేక పాలన వైసీపీ ప్రజా ప్రతినిధులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని కాలవ ఆరోపించారు. ప్రభుత్వం నుండి అందాల్సిన సహాయం అందక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. వ్యవసాయాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిన జగన్‌మోహన్‌రెడ్డి రైతు ద్రోహిగా మిగిలిపోతాడాని కాలవ శ్రీనివాసులు ఆరోపించారు.

కృష్ణా జలాలపై గెజిట్ నోటిఫికేషన్ రద్దు చేయాలి

- 20, 21 తేదీని విజయవాడలో 30 గంటల నిరసన దీక్షలు.. సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, నవంబర్ 13 ప్రభాతవార్త బ్యూరో

కృష్ణా జలాల పున:పంపిణీపై కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫి కేషన్‌ను వెంటనే రద్దు చేయాలని సీపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ నీలం రాజశేఖ ర్‌రెడ్డి భవన్‌లో ఆ పార్టీ నాయకులతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహి ంచారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ.. ఆంధ్ర, తెలంగాణ విభజన సమయంలో రాష్ట్రం విడిపోయేటప్పుడు ఎపికి 512 టిఎంసిలు తెలంగాణకు 209 టీఎంసీలు కేటాయించారని గుర్తు చేశారు. తెలంగాణలో ఇ టీవల జరి గిన ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు లబ్ది చేకూర్చే విధంగా కృష్ణా జలాలల పున: పంపిణీ కేంద్రం విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్‌కు ఎపి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి అడ్డు చెప్పకుండా వత్తాసు పలుకుతున్నారని ఆగ్ర హం వ్యక్తం చేశారు. కృష్ణ జలాలకు సంబంధించి నాగార్జున సాగర్ కుడి, ఎడ మ కాలువ క్రింద 13 లక్షలు, కృష్ణ డెల్లా కింద 15 లక్షలు, రాయ లసీమలో 2 లక్షలు వెరసి ఏపిలో 30 లక్షల ఎకరాలు ఎడారిగా మారే అవకాశం ము ందని విరుచుకుపడ్డారు.

ఈ నెల 20, 21వ తేదీల్లో కమ్యుని స్టు పార్టీ ఆధ్వర్యంలో విజయ వాడలో 30 గంటల దీక్షలు జర గను న్నాయని, ఈ కార్యక్ర మాలకు జిల్లా నుంచి అనేక మంది నా యకులు పాల్గంటున్నట్లు జాఫర్ స్పష్టం చేశారు. అనంతరం గోడ పత్రికలను, విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహా య కార్యదర్శిలు నారాయణస్వామి, మల్లికా ర్జున, కార్యదర్శివర్గ సభ్యులు రాజారెడ్డి, కార్యవర్గ సభ్యులు శ్రీరాములు, నారాయ ణస్వామి, రామకృష్ణ, రాజేష్‌గౌడ్, సంతోష్‌కుమార్, కుళ్లాయ్‌స్వామి, నగర సహాయ కార్యదర్శి అల్లీపీరా, రైతు సంఘం కార్యదర్శి రాము తదితరులు పాల్గొన్నారు.

గోడ పత్రికలను విడుదల చేస్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి తదితరులు

లేపాక్షి ఆలయంలో దీపావళి సందడి

నంది వద్ద దీపాలు వెలిగించిన దృశ్యం, ఆలయం ముందు దీపాలు ఏర్పాటు చేసిన దృశ్యం

లేపాక్షి, నవంబర్ 13 ప్రభాతవార్త

ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి వీరభద్రస్వామి ఆలయంలో దీపావళి సందడి నెలకొంది. దీపావళి పండుగ సందర్భంగా ఆలయ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ నరసింహమూర్తి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రధానఅర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాసులు నేతృత్వంలో దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. ఆలయంలో దీపాలు వెలిగించడంతో ఆలయానికి దీపావళి శోభ వచ్చింది. ఆలయ ప్రధాన ద్వారం, నాట్యమండపం, గర్భాలయం, ఏడు శిరస్సుల నాగేంద్రుడ, నంది విగ్రహాల చుట్టూ దీపాలను వెలిగించారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయ కక్షలకు పచ్చని చెట్లను బలి చేయవద్దు

మొక్కలు పంపిణీ చేస్తున్న పరిటాల శ్రీరామ్

తాడిమర్రి, నవంబర్ 13 ప్రభాతవార్త

చెట్లను పూజించడం వాటిని దైవంగా చూడటం అనాదిగా వస్తున్న మన సాంప్రదాయమని టిడిపి ధర్మవరం ఇన్‌చార్జ పరిటాల శ్రీరామ్ అన్నారు. సోమవారం తాడిమర్రి మండలం చెల్లవారిపల్లి కాటి కోటేశ్వరస్వామి క్షేత్రంలో ఆయన మొక్కలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ధర్మవరం నుంచి క్షేత్రానికి చేరుకుని కాటి కోటేశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. చెట్లు నరికే విష సంస్కృతికి ముగింపు పలికి వాటిని పెంచడం ద్వారా పొందే ఆనందాన్ని చూడాలని పిలుపునిచ్చారు. పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు ఆధ్వర్యంలో తాడిమర్రి మండలంలో మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో పంపిణీ చేస్తామని, అలాగే కార్తిక సోమవారం సందర్భంగా ఆయన కొన్ని మొక్కలు నాటారు. తాడిమర్రి మండలంలో కొందరు వ్యక్తులు మొక్కలు, చెట్లు నరికి భవిష్యత్తును నాశనం చేస్తునానరన్నారు. రాజకీయ కక్షకు చెట్లను నరకడం సరి కాదన్నారు. ఈ సందర్భంగా మండలంలో 10వేలు మొక్కలు నాటాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ కూచి రాము, కూచి మల్లి, కొనెదల రాజశేఖర్, నిడిగల్లి సర్పంచు భూషణ, పిన్నెదరి మాజీ సర్పంచు విశ్వనాథ్, గణేష్, రామాపురం రాము, ఆత్మకూరు బిసి సెల్ నాయకులు ముసుగు శ్రీనివాసులు, కొనెదెల సాయి, సాంబ, మద్దెల చెరువు రామాంజి, ఎలక గోపాల్‌రెడ్డి, లక్ష్మన్న, పలు గ్రామాల నుంచి శ్రీరామ్ అనుచరులు, పరిటాల అభిమానులు, మాల్యవంతం విజయకుమార్, నిడిగల్లు చంద్రశేఖర్, నాగేంద్ర, పాపానాయుడు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళి వేడుకలు

అగళి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలో దీపావళి పండుగ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే స్నానమాచరించి కొత్త దుస్తులు ఆచరించి దేవాలయాలకు వెళ్లడంతోపాటు ముఖ్యంగా మహిళలు దీపాలను వెలిగించారు. సాయంత్రం చిన్నారులతో కలిసి టపాసులను పేల్చారు. ఈ పండుగ ఉద్దేశం చెడుపై మంచి సాధించిన విజయంగా నరకాసురున్ని వధించి పీడ తొలగించి చీకటిని పారద్రోలి వెలుగులు నింపేదని, అందురోసమే దీపాలను వెలిగించడమే ఈ పండుగ ఉద్దేశ్యమన్నారు.

26న ఆస్తమా వైద్యశిబిరం

హిందూపురం టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

ఈ నెల 26వతేదీన ఆస్తమా మరియు కోల్డ్ అలర్ట్ వ్యాధులకు సంబంధించి వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆనంద్ మార్ట్ ప్రచారసంఘం, విశ్వహిందూపరిషత్ హిందూపురం శాఖ సహకారంతో పట్టణంలోని నింకంపల్లిలో ఉన్న విద్యారణ్య ఆవాస విద్యాలయం సరస్వతీ విద్యామందిరంలో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇదే రోజు ఉదయం 7 గంటల నుండి రిజిస్ట్రేషన్లు ప్రారంభమవుతాయని వైద్య శిబిరంలో పాల్గొనేవారు 200 రూపాయలు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 9591091046, 9448310979కు సంప్రదించాలని వారు తెలిపారు.

నేటి నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

చిలమత్తూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మంగళవారం నుండి 20వతేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులు పాతూరి నాగభూషణం, అయ్యంకి రమణయ్య, తదితరులను స్మరించుకోవడం, 17న కవి సమ్మేళనం, 18న పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, 19న దిశా చట్టం, మహిళా సాధికారతపై చర్చ, 20న డిజిటల్ గ్రంథాలయంపై అవగాహన, ముగింపు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కావునా ఇందులో పుర ప్రజలు, పాఠకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ఖాతా డబ్బులు సురక్షితంగా ఉండాలంటే..

బయోమెట్రిక్ లాక్ చేసుకోండి

- మేనేజర్ వినోద్‌కుమార్..

అగళి, నవంబర్ 13 ప్రభాతవార్త

ఈ మధ్య కాలంలో సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. గత 8 నెలల క్రితం కర్ణాటక బ్యాంకు, ఆంధ్ర గ్రామీణ బ్యాంకుల్లో ఖాతాదారులకు తె లియకుండానే వారి ఖాతాల్లో ఉ న్న డబ్బులు మాయమాయ్యయి. ఇలాంటి విషయాలపై మేనేజర్‌ను వివరణ కోరగా ఖాతాల్లో డబ్బులు సురక్షితంగా ఉండాలంటే ఖాతాదారులు బయోమెట్రిక్ లాక్ చేసుకోవాలని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ వినోద్‌కుమార్ తె లిపారు. ఆధార్ వేలిముద్రలను కాపీ చేసి సైబర్ నేరగాళ్లు రైతు భరోసా, పెన్షన్ పంపిణీ లాంటి చేత అలాంటి వారి ముద్రలను సేకరించి డబ్బులను దొంగిలిస్తున్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా ఉండాలంటే డబ్బు పోయిన వారు 1930 సైబర్ క్రైంకు కంప్లైంట్ చేయాలన్నారు. నిరక్షరాస్యత, అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని సైబర్ నేరగాళ్లు రె చ్చి పోతుంటారని, ఆధార్ వేలి ముద్రలను స్కాన్ చేసుకుని నకిలీవి తయారు చేసి డబ్బులు కాజేస్తుంటారని, అందుకే తప్పకుండా బయోమెట్రిక్ లాక్ చేసుకోవాలన్నారు. ఎం.ఆధార్ సైట్‌లోకి వెళ్లి ఆ యూప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని బయోమెట్రిక్ లాక్ చేస్తే మీ డబ్బులు సురక్షితంగా ఉంటాయన్నారు. లాక్ చేసుకోవడానికి ఖాతాదారులకు ఓటిపి వస్తుందని, లాక్ తెరవడానికి కూడా ఓటిపి వస్తుందని ఖాతాదారులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ తెలిపారు.

15న టిడిపి బిసిల అఖిలపక్ష సమావేశం

పుట్టపర్తిటౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త

బిసిల అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ తెలిపారు. సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈ సమావేవానికి అన్నిపార్టీల బిసి నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొని భవిష్యత్తు ప్రణాళికలను నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఆరోజుబ్రాహ్మణపల్లిలోని శ్రీనివాస కల్యాణ మండపంలో 10:30 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. అన్ని పార్టీల నాయకులు ప్రజా సంఘాల నాయకులు పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని విమర్శించే స్థాయి మీకు లేదు

మాట్లాడుతున్న మల్లికార్జున

మడకశిర నవంబర్ 13 ప్రభాతవార్త

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిని రెండు రోజుల క్రితం వైకాపా నాయకుడు రమేష్ మరియు కొంతమంది దళిత సోదరులు తీవ్ర పదజాలంతో విమర్శలు చేశారని ఆయన్ను విమర్శించే స్థాయి వైకాపా నాయకులకు లేదని తేదేపా నాయకులు విశ్రాంత ఆర్‌డబ్ల్యూఎస్ ఎఈ మల్లికార్జున ఆదిరెడ్డిపాళ్యంలోని తన స్వగృహంలో సోమవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. ఎమ్మెల్యేతో పాటు మీరు ఆయన్ను సారా అమ్ముకొన్నారని విమర్శలు చేశారని ఆయన బ్రతుకు తెరువు కోసం ప్రభుత్వం ఇచ్చిన లైసెన్స్‌తో వ్యాపారం చేస్తే అక్రమం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఇంకను ఎన్నో వ్యాపారాలు చేశారని పట్టుగ్రుడ్లు కూడా అమ్మారని అందులో నష్టం వచ్చిందని వ్యాపారాలు వదిలేసి రాజకీయాలలోకి వెళ్లడం జరిగిందని అన్నారు. ఆయన ఎక్కడ అవినీతికి పాల్పడకుండా వ్యాపారాలు చేశారని అన్నారు. రాజకీయాలలోకి వచ్చిన తరువాత ఆయన పరిశ్రమలను నెలకొల్పి ప్రజలకు సేవచేసి ప్రజలకు సహాయం చేసి అంచెలంచలుగా ఎదిగి రాష్ట్రస్థాయి నాయకుడైనాడని అన్నారు. మీ పార్టీ అధినేత జగన్‌రెడ్డి ప్రమాదకరమైన మద్యం బ్రాండ్లను తయారుచేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని అన్నారు. వైకాపాకు చిత్తశుద్ధిలేదని ఉండవల్లి శ్రీదేవి మానసిక క్షోభకు గురై తేదేపా లో చేరారని గుర్తుచేశారు. నిత్యం దళిత అభ్యున్నతికి కృషి చేస్తామని ఉత్తుత్తి ప్రేమను ఒలకబోశారని ఎద్దేవా చేశారు. వైకాపా నాయకులు రాజకీయ పరంగా ఆరోపణలు చేయడంతో తప్పు లేదు కానీ వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని అన్నారు. నేను కూడా నిరుపేద దళిత కుటుంబంలో పుట్టి చెప్పులు కుట్టి, అగ్ర కులాల నివాసాలలో పనులు చేసి పొట్ట నింపుకొని ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సంపాదించి పదవి విరమణ తరువాత కూడా తాను గతాన్ని మర్చిపోలేదని అన్నారు. మా తల్లి తండ్రులు నేర్పిన సంస్కారం మా ప్రియతమ నేత గుండుమల తిప్పేస్వామి నేతృత్వంలో నేర్చుకొన్న క్రమశిక్షణతో మీ మాదిరి దిగజారుడు మాటలు మట్లాడలేమని అన్నారు. ఇప్పటికైనా ఇటాంటి దిగజారుడు మాటలకు స్వస్తి పలకాలని లేకుండా ప్రజాక్షేత్రంలో జరిగే కురుక్షేత్రంలో కౌరవులకు జరిగిన పరిస్థితే వైకాపా ప్రభుత్వానికి పడుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజు, మంజునాథ్, రవి, వైజాగ్‌రమేష్, బుల్లెట్ శంకర్, తనోజ్‌కుమార్, సంతోష్‌కుమార్, కమలాకర్, రామాంజి లు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో మీరు చేసిన అభివృద్ధి చెప్పగలరా?

మాట్లాడుతున్న ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు

అమరాపురం,నవంబర్ 13,ప్రభాతవార్త

నియోజకవర్గ ప్రజలకు మీరు చేసిన కృషి మేలు ఏంటో ప్రజలకు వివరించి అదేవిధంగా మీరు చేసిన అభివృద్ధిని చెప్పాలని మడకశిర నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు జయ కుమార్ స్థానిక ఎమ్మెల్యేను మరియు వైసిపి నాయకులను కోరారు. తద్వారా ప్రజలను మెప్పించాలి అన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, దోపిడీలను ప్రజలకు తెలియజేస్తూ అనునిత్యం ప్రజల కోసం నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడుతున్న తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామి పైన అసత్య ఆరోపణలు చేస్తున్న వైసిపి నాయకులారా ఒక సారి మీ మపస్సాక్షిని అడగండి సమాధానం మీ అంతరాత్మ చెబుతుంది. ఈ నియోజకవర్గంలో గుండుమల తిప్పేస్వామి చేసినటువంటి మంచి కార్యక్రమాలు ప్రజలకు చేసిన మేలు శాశ్వతంగా కళ్ళకు కట్టినట్లు కనబడుతున్నాయి అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా వేసిన రోడ్లు, విద్యాబివృద్ధి కోసం మంజూరైన అప్పటి పాఠశాలలు, పసతి గృహాలు ప్రతి గ్రామంలోనూ వేసిన సీసీ రోడ్లతో పాటు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్న సమయంలో ఆరోగ్యపరంగా ప్రజల ఇబ్బందులను గుర్తించి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వారా చేసిన కోట్లాది రూపాయల ఆర్థిక సహాయం ప్రజల హృదయాల్లో నిలిచిందన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చి నాలుగున్న సంవత్సరాలు గడచిన అమరాపురం నుంచి విరుపసముద్రంకు వెళ్ళే తారు రోడ్డు చూస్తే మీరు చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు తెలుసుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బి.టి.చెన్నప్ప.మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మహేష్,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జి.ఎన్.నాగరాజు, కార్యవర్గ సభ్యులు నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

సాఫ్ట్‌బాల్, బేస్‌బాల్‌కు ఎంపికైన విద్యార్థులు

రొద్దం, నవంబర్ 13 ప్రభాతవార్త

విద్యార్థినులకు స్పోర్ట్స్ పరికరాలు అందిస్తున్న ఎస్టె ఒలిబాషా

రాష్ట్రస్థాయి పో టీలకు సెలెక్ట్ అయినటువంటి నారా నాగేపల్లి హై స్కూల్ విద్యార్థులకు స్పోర్ట్స్ షూ, టి షర్టులను ఈడిగ నాగభూషణ్ గౌడ్ స్పాన్సర్ చేశారు. ఈ కార్యక్రమంలో రొద్దం ఎస్సై, సెక్రెటరీ బాబు, నారా నాగేపల్లి హై స్కూల్ హెచ్ఎం రంగప్పని పిఈటి మహేష్ అభినందించడం జరిగింది. అలాగే ఎస్సై మాట్లాడుతూ.. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఇంకా ఉన్నత క్రీడా శిఖరాలను అధిరోహించాలని క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడారు. సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులు సాఫ్ట్ బాల్ అండర్-14 విభాగంలో టి.సుకన్య, కె.సాయి రామాచారి,చందన, బేస్‌బాల్ అండర్-17 విభాగంలో అక్షయ, ఇ.ద్రాక్షాయిని ఎంపికైనట్లు తెలిపారు.

సిడబ్ల్యూసి సభ్యులు రఘువీరారెడ్డి కుటుంబంలో తీవ్ర విషాదం

మడకశిర నవంబర్ 13 ప్రభాతవార్త

మృతుడు శ్రీరామప్ప

సిడబ్ల్యూసి సభ్యులు మాజీ మంత్రి డాక్టర్ ఎన్.రఘువీరారెడ్డి కుటుంబంలో సోమవారం విషాదం నెలకొంది. రఘువీరారెడ్డి అన్న అనిల్‌బాబు తండ్రి అయిన శ్రీరామప్ప అనారోగ్యంతో వయోభారం కారణంతో సోమవారం మృతి చెందారు. అన్న మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే రఘువీరా హుటా హుటీన స్వగ్రామంకు చేరుకొని కుటుంబసభ్యులతో కలసి మృతుడు స్వగ్రామైన గంగుళవాయి పాళ్యంకు చేరుకొని అంతక్రియల్లో పాల్గొన్నారు.

గుడిబండ మండలంలో గంజాయి కలకలం

గుడిబండ, నవంబర్ 13 ప్రభాతవార్త

గుడిబండ మండల పరిధిలోని సిసిగిరి గ్రామంలో గంజాయి సాగు చేస్తున్నారన్న వార్త మండల వ్యాప్తంగా కలకలం రేపింది. సిసిగిరి గ్రామానికి చెందిన దొడ్డనింగప్ప కుమారుడు ఎంజారప్ప వద్ద నుంచి కర్ణాటక పోలీసులు గంజాయి స్వాధీనం చేసుకున్నారు. సిసిగిరి గ్రామంలోని ఎంజారప్ప పొలంలో గంజాయి సాగు చేస్తున్నారన్న సమాచారంతో కర్ణాటక రాష్ట్ర పట్టనాయకనహళ్లి పోలీసులు ఎంజారప్ప ఇంటి పరిసరాలు, వారి పొలాల్లో తనిఖీలు నిర్వహించి గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. తదనంతరం ఎంజారప్పకు కర్ణాటక పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఎంత మొత్తంలో గంజాయి దొరికిందన్న సమాచారం బయటికి రాలేదు. ఈ సందర్భంగా పట్టనాయకనహళ్లి సబ్ ఇన్స్‌పెక్టర్ భవిత మాట్లాడుతూ.. ఈ కేసుకు సంబంధించిన వివరాలను ఉన్నతాధికారుల సమక్షంలో వెల్లడిస్తామని తెలిపారు.

బాలల హక్కుల వారోత్సవాలను విజయవంతం చేయండి

-ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి

పుట్టపర్తిటౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త

బాలల హక్కుల వారోత్సవాలు మరియు అంతర్జాతీయ దత్తత మాసంను విజయవంతం చేయాలని ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి పిలుపునిచ్చారు. సోమ వారం ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రతి సవత్సరం బాలల దినోత్సవం వేడుకలు జరుకుంటున్నామని, అందులో భాగంగా మంగళవారం పుట్టపర్తి పట్టణంలోని చిన్నపల్లి ఉన్నత పాఠశాలలో శిశుసంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ మితి చైల్డ్ హెల్ప్‌లైన్ 1098వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. ఈ వారోత్సవాలలో భాగంగా 15న ఆన్‌లైన్ గురించి యువతకు విద్యార్థులకు శిక్షణ నిర్వహిస్తామన్నారు. 16న బాలబాలికలకు వేరువేరు క్రీడలలో పోటీలు నిర్వహిస్తామని, 17న వివిధ మండలాలలో యువతకు చిత్రలేఖనంలో పోటీలు నిర్వహిస్తామన్నారు. 18న బాలబాలికల సంరక్షణ గురించి ఆయా శాఖల వారి ఆధ్వర్యంలో శిక్షణ నిర్వహిస్తామన్నారు. 19న మానవహారం, కొవ్వొత్తుల ర్యాలీ, 20న అంతర్జాతీయ బాలల హక్కుల పరిరక్షణ దినోత్సవం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు పాల్గొని విజయంతం చేయాలని కోరారు.

ఘనంగా గుజరాత్ నూతన సంవత్సర వేడుకలు

సత్యసాయి మహాసమాధి

పుట్టపర్తిటౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త

గుజరాత్ రాష్ట్రంలో సూరత్‌కు చెందిన సత్యసాయి భక్తులు ప్రశాంతి నిలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం వారు ప్రశాంతినిల యంలోని సాయి కుల్వంత్ హాల్లో వారి సాంప్రదాయ పద్ధతిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించు కున్నారు. సోమ,మంగళవారం కూడా ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు సత్యసాయి బాబా భక్తులు తెలిపారు. సాయంత్రం సత్యసాయి సేవ విద్యార్థులు నిర్వహించిన నాటికలు అలరించాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతి యేటా సత్యసాయి సన్నిధిలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. మంగళ వారం కూడా సంగీత కచేరి,నాటికలు ప్రదర్శించనున్నట్లు వారు తెలిపారు. అదే విధంగా ప్రశాంతి నిలయంలో సత్యసాయి భక్తులు ప్రతి యేడాది నిర్వహించే అఖండ బజన శనివారం సాయంత్రం వరకు సాయికుల్వంత్ హాల్లో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

అగ్నికి ఆహుతైన కేబుల్‌వైరు, స్ప్రింక్లర్‌పైపులు

అగ్నికి ఆహుతైన స్ప్రింక్లర్‌పైపులు

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), నవంబర్ 13, ప్రభాతవార్త

కొత్తచెరువు మండల పరిధిలోని కేశాపురం గ్రామానికి చెందిన ఇరువురు రైతుల కేబుల్ వైరు, స్ప్రింక్లర్ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. బాధిత రైతులు అందించిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన వై.చంద్రమ్మ అనే రైతు పంట పూర్తవడంతో పొలంలోనే స్ప్రింక్లరు పైపులు, అన్ని ఒక చోట ఉంచడం జరిగింది. అయితే గుర్తు తెలియని వ్యక్తులు పొలంలోని ఎండు గడ్డికి నిప్పు పెట్టడంతో ఆ మంటలు తీవ్రమై పొలంలో ఉన్న స్ప్రింక్లరు పైపులు కాలిపోవడం జరిగింది. అదే పొలం ప్రక్కన ఉన్న రైతు నరేష్‌కు చెందిన బోరుకు అమర్చిన విద్యుత్ కేబుల్ వైరు సైతం పూర్తిగా కాలిపోయినట్లు రైతులు వాపోయారు. ఎవరో ఆకతాయిలు చేసిన పనికి రైతులు నష్టపోయామని వాపోయారు. ఈ విషయమై కొత్తచెరువు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు.

ద్విచక్రవాహనాలు ఢీ కొని వ్యక్తి వ్యక్తిమృతి

అరబిందో పాల్ (ఫైల్‌ఫోటో)

పుట్టపర్తిటౌన్, నవంబర్ 13, ప్రభాతవార్త

పట్టణంలోని చిత్రావతి ఘాట్‌సమీపంలో రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొని ఒకరు మృతిచెందిన సంఘటన జరిగింది. ఆదివారం రాత్రి 7 గంటలకు బీహార్‌కు చెందిన అరబింద్ పాల్(29) పని నిమిత్తం బుక్కపట్నంకు వెళ్ళి తిరిగి పుట్టపర్తికి వస్తున్న సందర్భంలో ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అనిల్ అనే వ్యక్తి చిత్రావతి ఘాట్ సమీపంలో ద్విచక్రవాహనాలు నిలిపి బండిమీద వేరే వ్యక్తితో మాట్లాడుతుండగా అరబింద్‌పాల్ ద్విచక్రవాహనంలో వస్తూ వేగంగా నిలిపి ఉన్న వాహనాన్ని ఢీ కొన్నారు. అతనికి తలపై తీవ్రగాయం కావడంతో ఆయనను సత్యసాయి జనరల్ ఆసుపత్రికి తలరించారు. మెరుగైన చికిత్స కోసం సత్యసాయి సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో మృతి చెందాడు. ఆపి ఉన్న బైక్‌మీద ఉన్న వ్యక్తి అనిల్‌కు తీవ్ర గాయాలయ్యాయి. అనుకోకుండా జరిగిన ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలపాలయ్యాయి.

గ్రీన్ అంబాసిడర్ ఆకస్మిక మృతి

అగళి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రమైన అగళిలో పని చేస్తున్న గ్రీన్ అంబాసిడర్ (ఎఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు, అగళి మండల కార్మిక సంఘం అధ్యక్షుడు (48) (గాంధీ, కెసిఆర్) అనే పేర్లతో అతన్ని పిలుచుకునే వారు. సోమవారం గుండె నొప్పి రావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమద్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. 18 నెలలుగా జీతాలు రాకపోవడంతో ఆసంతృప్తితో ఇల్లు గడవలేని పరిస్థితి ఉండటంతో జీతం వచ్చే వరకు గ్రీన్ అంబాసిడర్ పనికి వెళ్లనడటంతో నాగరాజు నెల రోజుల క్రితం తెలిపారు. నాగ ఉన్నఫలంగా మృత్యుఒడిలోకి జారుకోవడంతో స్నేహితులతోపాటు గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి. అతనికి రావాల్సిన జీతమైనా వచ్చే విధంగా చూడాలని కుటుంబ సభ్యులు అంటున్నారు.

నేటి నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

లేపాక్షి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మంగళవారం నుండి 20వతేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి జయసింహరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 14న బాలల దినోత్సవం, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్, పోలూరి నాగభూషణం, అయ్యంకి వెంకటరమణయ్య తదితరుల సంస్మరణసభ నిర్వహించడం జరుగుతుందన్నారు, 17న కవి సమ్మేళనం, 18న పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వపు పోటీలు, 19న మహిళా దినోత్సవం సందర్భంగా దిశా చట్టంపై మహిళలకు అవగాహన, 20న డిజిటల్ గ్రంథాలయంపై అవగాహన, పోటీల్లో గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టండి

రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న దృశ్యం

లేపాక్షి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండల కేంద్రానికి సమీపంలోని 554 జాతీయ రహదారి నుండి లేపాక్షికి వచ్చే కూడలిలో ప్రతి రోజు ఏదో ఒక రకంగా ప్రమాదాలు జరుగుతూనే వున్నాయని వాటి నివారణకు చర్యలు చేపట్టాలని లేపాక్షి మండల యువకులు అభి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. వివరాలు ఇలా వున్నాయి. ప్రధానంగా జవహర్ నవోదయ విద్యాలయం సమీపంలోని జాతీయ రహదారి నుండి లేపాక్షి వైపు రావడానికి రహదారులను ఏర్పాటు చేశారు. మరీ చిన్నవి కావడంతో వాహనాలు తిరిగేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ నేపథ్యంలో అటు ఇటు వేగంగా వచ్చే వాహనాలు ప్రమాదానికి గురవుతున్నాయి. వారంలోపే మూడు నాలుగు ప్రమాదాలు జరిగినట్లు తెలుస్తోంది. జాతీయ రహదారి గుండా వాహనాలు అటు ఇటూ వెళ్లే సమయంలో స్పీడ్ బ్రేకర్లు గానీ, జీబ్రా లైన్లు గానీ లేపాక్షికి వెళ్లే సూచిక బోర్డులు గానీ, స్పీడ్ లిమిట్ బోర్డులు గాని లేకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. జాతీయ రహదారికి సంబంధించిన అధికారులు వీటిని ఏర్పాటు చేయకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నట్లు వారు నిరసన కార్యక్రమంలో అధికారులను విమరి ్శంచారు. ఇప్పటికైనా జాతీయ రహదారి నుండి లేపాక్షికి వచ్చే సర్కిల్‌లోని రహదారులను మరింత వెడల్పు చేసి సూచిక బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువకులు రమేష్, షెక్షావలి, చంద్రశేఖర్, జనార్ధన్, సురేష్, శ్రావణ్, తదితర వాహనదారులు పాల్గొన్నారు.

ఫలవృక్షాలను అడ్డంగా నరుకుతున్నా..

పట్టించుకోని అటవీశాఖ అధికారులు

ఎస్సీసెల్ అధ్యక్షుడిపై అక్రమ కేసులు పెట్టడం సహేతుకం కాదు

- జిల్లా టిడిపి ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు

ఓబుళదేవరచెరువు, నవంబర్ 13, ప్రభాతవార్త : మడకశిర ఎమ్మెల్యేలే తిప్పేస్వామి అవినీతి అక్రమాలపై ప్రశ్నించిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మం జునాథ్‌పై అక్రమ కేసులు పెట్టడం సహేతుకం కాదు అని జిల్లా టిడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు అన్నారు. సోమవారం ఓడీచెరువు మం డలం కొండకమర్ల టిడిపి కార్యాలయంలో విలేకరుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బడిశం రామాంజినేయులు మాట్లా డుతూ.... తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతిష్టను దెబ్బతీసేవిధంగా మడ కశిర ఎమ్మెల్యే తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడుగా నియామకం చేప్పటినప్పటి నుండి దర్శన టికెట్లను అమ్ముకోవడాన్ని మంజు నాథ్ తీవ్రంగా తప్పుపట్టాడన్నారు.

అంతే కాకుండా నియోజకవర్గ వ్యాప్తంగా అంగన్‌వాడీల నియామ కంలోనూ, వాలంటీర్‌ల నియమాకంలోనూ, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లోని అక్రమాలపై సోషల్ మీడియా వేదికగా తన బండాన్ని బయటపెట్టాడన్నారు. రాజా ్యంగ బద్ధమైన పదివిలో ఉండి అవినీ తికి పాల్పడుతున్న ఎమ్మె ల్యే అవినీతిని గురించి మాట్లా డితే కేసులు బనాయిం చ డం సమంజసం కాదన్నారు. సోషల్ మీడియాలో చేసిన వా ్యఖ్యలకు కేసులు నమోదు చేయకూడదని దేశ అతు ్యన్నత న్యాయస్థానం స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినా కేసులు ఎలా నమోదు చేస్తారని రామాం జినేయులు ఆగ్రహం వ్యక్తం

మాట్లాడుతున్న ఎస్సీ సెల్ నాయకులు

చేశారు. ఈ సమావేశంలో పుట్టపర్తి నియోజ కవర్గ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సన్నగాళ్ల గంగాద్రి, నాయకులు సురేష్; కుళ్లాయప్ప, దారా శ్రీనివాసలు పాల్గొన్నారు.

శివాలయంలో సోమావతి అమావాస్య పూజలు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలిం గేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి సోమవారం అర్చకులు చంద్రశేఖం శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు పంచామృతాభిషేకాలు నిర్వహించి ప్రత్యేక అలంకరణ చేశారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరి అమ్మవారికి అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, తేజన ్వామి, గంగాధర్‌శర్మలు కుంకుమాం్చనలు తది తర పూజా కార్యక్రమాలు నిర్వహిం చారు. శ్రీసీతారామలక్ష్మణ ఆంజనే య స్వామికి, నవగ్రహాలకు శంకరయ్యశర్మ, గిరిశర్మలు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. సోమావతి అమావాస్యను పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయా నికి చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. అదేవిధంగా ఆలయం ఆవర ణలో వున్న రావిచెట్టు, వేపచెట్టుకు ప్రదక్షణలు నిర్వహించారు. సోమా వతి ఆమా వాస్య రోజు రావిచెట్టు, వేపచెట్టుకు ప్రదక్షణలు చేయడం వల్ల అను కున్న కోర్కెలు నెరవే రుతాయని పురాణాలు చెబుతున్నాయి. అనంతరం హాజరైన వారికి తీర్థప్ర సాదాలు పంపిణీ చేశారు.

శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామిని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

ఎమ్మెల్యే పరామర్శ

నిర్మలమ్మను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పెద్దవడుగూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని వైసిపి జిల్లా ప్రధాన ప్రధాన కార్యదర్శి గూ డూరు సూర్యనారాయణరెడ్డి సతీ మణి నిర్మలమ్మను సోమ వారం ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. నిర్మలమ్మ మో కాలి శస్త్ర చికిత్స చేయించుకు ని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుం టుండడంతో విషయం తెలుసు కు న్న ఎమ్మెల్యే కేతిరెడ్డి గ్రామానికి వెళ్లి ఆమెను పరామర్శించి ఆరోగ్య పరి స్థితులను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే వెంట మండల వైసిపి నాయ కులు, కార్యకర్తలు వున్నారు.

56వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలు

తనకల్లు, నవంబర్ 13, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని గ్రంధాలయంలో ఈ నెల 14 నుండి 20వ తేది వరకు 56వ గ్రం ధాలయ వారోత్సరాలను జయప్రదం చేయాలని గ్రంధాలయ అధికారి ఎస్.మస్తాన్‌వలి సోమ వారం ప్రకటన విడదుల చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు 14వ తేదిన బాలల దినోత్సవం, 15న పుస్తకప్ర దర్శన,16వ తేదిన గ్రంధాలయంలో పాల్గొన్న ప్రముఖలు డాక్టర్. ఎస్ఆర్ రంగానాథన్, పోతూరి నాగభూ షనం, అయ్యంకి వెంకట రమణయ్య తదితరు లను స్మరించట, 17వ తేదిన కవి సమ్మే ళనం, సెమి నార్లు, రచయితల సందేశాలు, 18వ తేదిన పాఠశాల విద్యార్థులకు చిత్రలే ఖనం, వ్యాసరచన, వక్తృత్వ,క్రీడల పోటీలు, 19వ తేదిన మహిళల దినోత్సవం సందర్భంగా దిశ చట్టం మహిళా సాధికారితపై చర్చ, 23వ తేదిన డిజి టల్ గ్రంధాలయములపై విద్యార్థినీ, విద్యార్థులకు అవగాహన మరియు గెలుపొందిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేయడం, జాతీయ గ్రంధాలయ వారోత్సవముల ముగింపు కార్యక్రమం నిర్వహించ డమైనది కావున పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు, గ్రంధాలయ పాఠకులు మరియు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయలన్నారు.

గ్రంధాలయ అధికారి మస్తాన్‌వలి

అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందిస్తున్న వందేమాతరం టీం సభ్యులు

తనకల్లు, నవంబర్ 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని చీకటి మానిపల్లికి చెందిన టి.నారా యణకు చాలా రోజుల నుండి కిడ్నీ సమస్యతో బాదపడుతూ వైద్యం చేయించుకోవడానికి ఆర్థికంగా ఇబ్బంది పడుతు న్నాడు. ఈ సమస్య వందేమా తరం టీం దృష్టికి రావడంతో టీం సభ్యులు స్పందించి వైద్య ఖర్చులకు రూ. 10వేల రూపా యలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీం సభ్య లు పాల్గొ న్నారు. ఇంకా ఎవరైనా టి. నారాయణ ఆరోగ్యం కోసం సహా యం చేయాలనుకుంటే 9849900192 నెంబర్‌కు ఫోన్ చేయగలరు.

ఓబులేసుకోనలో స్వాతి నక్షత్రం పూజలు

తాడిపత్రిరూరల్, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని ఓబులేసుకోనలో వెలసిన శ్రీల క్ష్మీనర సింహస్వామి ఆలయంలో ఆదివారం స్వాతి నక్షత్రం సం దర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మనక్ష త్రం స్వాతి నక్ష త్రాన్ని పురస్క రించుకుని ఉదయం అర్చకులు యోగానందశర్మ స్వామి వారికి అభిషేకాలు, అర్చ నలు, విశ్వక్సే నారాధన, వాసు దేవపుణ్యా హవా చన ము, నవకలశస్థాపన, తిరు మంజనసేవ, ప్రాకా రోత్సవం, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, తదితర పూజా కార్య క్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీల క్ష్మీ నరసిం హస్వామి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో వుంచి ఆలయం చుట్టూ ప్రద క్షిణలు నిర్వహి ంచారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించు కున్నా రు. హాజరైన భక్తు లకు అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.

శ్రీలక్ష్మీనరసింహస్వామిని అలంకరించిన దృశ్యం

ఆటో - కారు ఢీ

- ఒకరు మృతి - పలువురికి గాయాలు

యాడికి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని వేములపాడు గ్రామ సమీప ంలో జాతీయ రహ దారిపై ఆదివారం ఆటో, కారు ఢీ కొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా పలువురికి గాయా లైన ట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలి పారు. గుంతకల్లు వైపు నుండి తాడిపత్రి వైపు కారులో వెళుతుం డగా ఎదురుగా తాడిపత్రి నుండి గుత్తి వైపు వస్తున్న ఆటోను ఢీ కొన డంతో ఆటో డ్రైవర్ హరికి గాయాలు కాగా, ఆటోలో వున్న రామచ ంద్రారెడ్డి అనే వ్యక్తి ఆటో నుండి కిందపడి తలకు తీవ్ర రక్తగాయాలైన అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరగడానికి ముఖ్యకారణం డ్రైవర్ కారును అతి వేగంగా, అజాగ్రత్తగా నడిరోడ్డుకి కుడివైపు పోయి ఎదురుగా వస్తున్న ఆటోని ఢీ కొట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన ఆటో డ్రైవర్‌ను గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదంలో మృతి చెందిన రామచంద్రారెడ్డి

మిత్రమా కుశలమా..

పూర్వపు విద్యార్థులు కలిసిన శుభవేళ

కదిరి, నవంబర్ 13 ప్రభాతవార్త

50 సంవత్సరాల క్రితం పాఠ శాలలో చదువుకున్న పూర్వ విద్యా ర్థులు సోమవారం పట్టణం లోని ఆర్య వైశ్య కళ్యాణ మండ పంలో అపూర్వకంగా కలుసుకుని ఒకరి నొకరు మిత్రమా కుషలమా అంటూ యోగ క్షేమాలు అడిగి తెలుసు కున్నారు. 1973-74 10వ తరగతి పూర్వపు విద్యార్థులు కమిటీగా ఏర్పడి పలు అంశాలపై చర్చించారు. అధ్య క్షులుగా అత్తారు మహబూబ్ బాషా, ఉపాధ్యక్షులుగా రామలింగయ్య, కార్యదర్శి ఎస్ఎండి బాషా, సహాయ కార్యదర్శి రజివుల్లా, కోశాధికారి శ్రీనివాసులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగా వీర నారాయణ, నాగేంద్ర, అల్లా బకాష్, జనార్ధన్‌రెడ్డి, అజంతుల్లా ఖాన్, భాస్క ర్‌రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, నారాయ ణస్వామి, రాధకృష్ణ, రమేష్‌బాబులను ఎంపిక చేశారు. కమిటీలో చర్చించిన అంశాలకు అనుగుణంగా సేవా కార్య క్రమాలు నిర్వహించడానికి ముందుకొచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వపు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసీతా రామాంజనేయ ఆలయానికి ఆర్థిక సహాయం

ఆర్థిక సహాయం అందజేస్తున్న హసనాపురం చంటీ

తనకల్లు, నవంబర్ 13, ప్రభాతవార్త:

మండల పరిధిలోని మండ్లిపల్లి గ్రామంలో శ్రీ సీతా రా మాంజనేయ దేవాలయ నిర్మాణ ం కోసం భారతీయ జనతా పార్టీ శ్రీ సత్యసాయి జిల్లా ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు హసనాపురం చంటి రూ. 5వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి. వెంకటేష్, నాగరాజు, జనర్ధాన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంఎల్‌సిని కలిసిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణానికి చెందిన వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు, ప్రైవే టు స్కూల్ కరస్పాండెంట్ దూదే కుల బాబయ్య సంద్యా లలో ఎంఎల్‌సి ఇషాక్ బాషను మర్యా దపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందచేశారు. అనంతరం పలు అంశాలపై ఎంఎల్‌సితో ఆయన చర్చించారు. ఎంఎల్‌సిని కలిసిన వారిలో మౌర్య స్కూల్ కరస్పాండెంట్ లక్కినేని ఆంజనేయులు, తదితరులు వున్నారు.

ఎంఎల్‌సి ఇషాక్‌బాషతో దూదేకుల బాబయ్య

ఆటో - కారు ఢీ

- ఒకరు మృతి - పలువురికి గాయాలు

యాడికి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని వేములపాడు గ్రామ సమీప ంలో జాతీయ రహ దారిపై ఆదివారం ఆటో, కారు ఢీ కొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా పలువురికి గాయా లైన ట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలి పారు. గుంతకల్లు వైపు నుండి తాడిపత్రి వైపు కారులో వెళుతుం డగా ఎదురుగా తాడిపత్రి నుండి గుత్తి వైపు వస్తున్న ఆటోను ఢీ కొన డంతో ఆటో డ్రైవర్ హరికి గాయాలు కాగా, ఆటోలో వున్న రామచ ంద్రారెడ్డి అనే వ్యక్తి ఆటో నుండి కిందపడి తలకు తీవ్ర రక్తగాయాలైన అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరగడానికి ముఖ్యకారణం డ్రైవర్ కారును అతి వేగంగా, అజాగ్రత్తగా నడిరోడ్డుకి కుడివైపు పోయి ఎదురుగా వస్తున్న ఆటోని ఢీ కొట్టడం వల్ల ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. గాయపడిన ఆటో డ్రైవర్‌ను గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రమాదంలో మృతి చెందిన రామచంద్రారెడ్డి

శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

పుట్లూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని శ్రీమద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద సోమవారం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించారు. శ్రీవీరబ్రహ్మేం ద్ర స్వామి కాలజ్ఞానం, ఆయన చె ప్పిన మాటలు తూచా తప్ప కుం డా జరుగుతున్నాయని నిర్వా హకుల ు తెలిపారు. మనం ధర్మాన్ని రక్షిస్తే ఆ ధర్మం మనల్ని రక్షిస్తుందని, సత్యమేవ జయతే అని సత్యమా ర్గంలో నడవాలని బ్రహ్మంగారు కాలజ్ఞానం బోధిం చారన్నారు. 5వ సోమవార ం దాతల సహకారంతో అన్నదాన కార్య క్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్య క్రమంలో దాతలు విష్ణు స్వామి, సుబ్బయ్య, రామచంద్రారెడ్డి, ఓబులేసు, బిజెపి మండల అధ్యక్షులు కుందూ శ్రీనివాసులరెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

భోజనం వడ్డిస్తున్న దృశ్యం

పేకాటరాయుళ్ల అరెస్ట్ - రూ.72,570 స్వాధీనం

యాడికి, నవంబర్ 13 ప్రభాతవార్త

యాడికి గ్రామ శివారులో ఆది వారం పేకాట ఆడుతున్న 8 మందిని అదు పులోకి తీసుకుని వారి వద్ద నుండి 72,570 రూ పాయల నగదు, 7 సెల్‌ఫో న్లు, 5 మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పేకాట, మట్కా, తదితర వాటిని ఆడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటా మని ఎస్ఐ పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎఎస్ఐ రామాంజినేయులు, వెం కటేష్, కానిస్టే బుళ్లు భూపతి, పవన్‌కుమార్‌రెడ్డి, గంగచంద్ర, సూర్యనారాయణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్న దృశ్యం

నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

కదిరి, నవంబర్ 13 ప్రభాతవార్త

మంగలవారం నుంచి ఈ నెల 20వ తేది వరకు జాతీయ గ్రంథాలయ వారో త్సవాలు నిర్వహిస్తున్నట్లు గ్రంథాలయ అధికారి కృష్ణ కిషోర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేశారు. మంగళవారం బాలల దినోత్సవం సందర్భంగా జవహర్‌లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారో త్సవాలీఈఉ ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రజా రక్షణభేరి గోడపత్రికలు విడుదల

నంబులపూలకుంట, నవంబర్ 13, ప్రభాతవార్త:

విజయవాడలో ఈ నెల 15వ తేదిన జరుగు ప్రజా రక్షణభేరి బహిరంగ సభలో కార్మిక, కర్షకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపియం పార్టీ మండల నాయకులు నాగిరెడ్డి, నాగరాజు, గెంగిరెడ్డిలు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో బహిరంగ సభకు సంబంధించిన గోడపత్రికలను విడుదల చేయడం జరిగింది.

మజీద్ నిర్మాణం పనులను పరిశీలించిన ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

పట్టణ సమీపంలోని ఆర్డీటి కాలనీలో నిర్మాణంలో వున్న మ జీద్ నిర్మాణం పనులను సోమ వారం వైసిపి రాష్ట్ర నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరా పురం ఫయాజ్‌బాష పరిశీలి ంచా రు. ఇందులో భాగంగా మజీ ద్ సెంట్రింగ్ పని పూర్తి కావడంతో ఆర్‌సి పనులను ఆయన పరిశీలించారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

పనులను పరిశీలిస్తున్న ఫయాజ్‌బాష

సత్యసాయి జిల్లా ఎస్‌సి సెల్ అధ్యక్షునిపై కేసు నమోదు చేయడం సరికాదు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

మడకశిర ఎమ్మెల్యేనపై అనుచిత వ్యాఖ్యలు చేశా రంటూ సత్యసాయి జిల్లా ఎస్‌సి సెల్ అధ్య క్షునిపై కేసు నమోదు చేయడం సరికాదని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అనంతపురం పార్లమెంటరీ ఎస్‌సి సెల్ జనరల్ సెక్రటరీ కొత్తపల్లి మల్లికార్జున పేర్కొ న్నారు. ఆయన మాట్లాడుతూ సోషల్ మీడియాలో విమర్శలు చేశారంటూ ఒక నాయకుడు వెళ్లి ఫిర్యా దు చేయడం సరికాదన్నారు. సోషల్ మీడియాలో విమర్శలపై కేసులు నమోదు చేయ కూడదని సుప్రీం కోర్టు ఆదేశాలు వున్నా కూడా ఎస్‌సి సెల్ అధ్యక్షునిపై కేసు నమోదు చేయ డాన్ని రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఇండియన్ పీనల్ కోడ్ లేదు అనడానికి ఇది ఒక నిదర్శనమన్నారు. రాష్ట్రంలో దళితుల అణచివేత కొనసాగుతూనే వుం దని ఇలాంటి తరుణంలో దళితుల పట్ల పోరాటం చేస్తున్న ఎస్‌సి సెల్ అ ధ్యక్షున్ని మానసికంగా వేధించడానికి అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో కేసు నమోదు చేశారన్నారు. ఏ కేసు నమోదు చేశారు, ఏ సెక్షన్ ప్రకారం నమో దు చేస్తారు చెప్పకుండా వుండడం అనేది తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

మల్లికార్జున

కురేకుప్ప పురసభ సభ్యుడిపై హత్యాయత్నం

- కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన నిందితుడు పరారీ

నిందితుడి హత్యాయత్నం దాడిలో తీవ్రంగా గాయపడిన కురేకుప్ప పురసభ సభ్యుడు

బళ్లారి, నవంబర్13, ప్రభాతవార్త; జిల్లాలోని సండూరు తాలూకా కురేకుప్ప పురసభ సభ్యుడు నాగరాజునాయక్(32)పై పట్ట పగలు కొడవలితో దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఘటన జరిగింది. తోర్నగల్ రైలే ్వస్టేషన్ సమీపంలో 11వ వార్డు ఘోర్‌పడే నగర్‌లో ఘటన జరిగింది. శుభకుమార్ అనే వ్యక్తి నాగరాజు తలకు, చేతులపై తీవ్రంగా కొడవలితో దాడి చేశాడు.

దీంతో అతడు తీవ్ర రక్తస్రావంతో గాయపడ్డాడు. కొన్ని రోజులుగా ఇంటి ముందు గల మురికి కాలువ విషయమై నిందితుడు శివకుమార్, నాగరాజునాయక్‌ల మధ్య వివాదం జరుగుతుండేది. ఈ కారణంగానే వీరిద్దరి మధ్య మాటామాటా పెరిగి కొడవలితో శివకుమార్ నాగరాజుపై హత్యా ప్రయత్నం చేసినట్లు కేసు నమోదు చేసుకున్న పోలీసులు తెలిపారు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన నాగరాజునాయక్‌ను బళ్లారి విమ్స్ ఆస్పత్రికి తరలించినట్లు, అతడి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోయి చేసుకుని నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు సమాచారం.

గ్రంథాలయ వారోత్సవాలను విజయవంతం చేయండి

నల్లమాడ నవంబర్ 13 ప్రభాతవార్త,

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 14నుంచి 20వరకు జరుగుతున్న 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలల్లో విద్యావంతులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని లైబ్రేరియన్ శకుంతలబాయి సోమవారం ప్రకటనలో కోరారు. విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు, గ్రంథాలయాల ప్రాముఖ్యత, వాటి ఆవస్యకతను గ్రంథాలయాల అభివృద్ధికి ప్రజల సహకారంతో పాటు సంపూర్ణ అక్షరాస్యత ఆవస్యకతను ప్రజలకు తెలియజేయడం, తదితర కార్యక్రమాలను వారోత్సవాలల్లో చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

యల్లనూరులో ఘనంగా దీపావళి

చిచ్చుబుడ్డి కాల్చుతున్న దృశ్యం

యల్లనూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

యల్లనూరు మండల వ్యాప్తంగా దీపావళి పండుగను ఆదివారం ఆనందంగా జరుపుకున్నారు. పండుగను పురస్కరించుకుని నూతన వస్త్రాలు ధరించి శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి పిండివంటలు చేసి నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం ఆనందోత్సాల నడుమ పోటీ పడుతూ టపాసులు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు.

వలిమా వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

నూతన వరునితో రమేష్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని అబు ల్ కలాం ఆజాద్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వలిమా వేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమే ష్‌రె డ్డి ముఖ్యఅతిథిగా హాజర య్యా రు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులకు శుభాకాం క్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా దీపావళివేడుకలు

తాడిపత్రి అర్బన్, నవం బర్ 13 ప్రభా తవార్త

దీపావళి పండుగ వేడు కలను ప్రజలు ఆదివారం ఘన ంగా జరుపు కు న్నారు. ఉద యమే లేచి స్నానాలు చేసి నూతన వస్త్రాలు ధరి ంచి శ్రీమహాలక్ష్మీ అమ్మ వారికి పిండివంటలు చేసి నైవేద్యం పెట్టి ప్రత్యేక పూజలు జరిపారు. సాయంత్రం చిన్నాపెద్దా తేడా లేకుండా ఆనందో త్సాలతో టపాసులు కాల్చుతూ సంబరాలు జరుపుకున్నారు. మార్వాడీలు, రాజస్థానీవారు తమ దుకాణాలను మామిడాకులు, విద్యుత్ దీపాలతో అలంక ్‌రించారు. మిఠాయిలు పంచుతూ దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

బాణసంచా కాల్చుతున్న దృశ్యం

ఇంటింటికి మొక్క పంపిణీ

పుట్లూరు, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని తక్కళ్లపల్లి గ్రామంలో సోమవారం రుద్రశక్తి అర్బన్ రూరల్ డవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో ఇంటింటికి మొక్కను పంపిణీ చేశారు. సొసై టీ స్థాపించి నాలుగు సంవత్స రాలు పూర్తయి ఐదవ సంవత్స రంలోకి అడుగిడుతున్న సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి జామ, అల ్లనేరేడు, తదితర మొక్కలను అందచేశారు. కాలుష్యాన్ని నివారించడంలో భాగంగా మొక్కలు పంపిణీ చేయడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సర్పంచు మహేశ్వర్‌రెడ్డి, పెద్ద వెంకట కొం డారెడ్డి, భీమిరెడ్డి శివప్రసాద్‌రెడ్డి, మల్లికార్జున, చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

మొక్క అందచేస్తున్న దృశ్యం

నేటి నుండి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

తాడిపత్రిఅర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని గ్రంథా లయంలో మంగళవారం నుం డి 20వతేదీ వరకు 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను నిర్వహిం చనున్నట్లు గ్రంథాలయ అధికారి రవికుమార్‌నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామోహన్‌రెడ్డి, కార్యదర్శి రమ ఆదేశాల మేరకు ఈ వారోత్స వాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా ఈ నెల 15వతేదీన పుస్తక ప్రదర్శన, 16,17,18,19 తేదీల్లో వివిధ అంశాలపై వివిధ స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు పోటీ పరీక్షలు వుంటాయన్నారు. 20వతేదీన వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేయడం జరుగుతుందన్నారు. కావునా ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

CHANGE OF NAME

My original name is **HAKEEM NABISA** S/O HAKEEM PEERASAB But, I was called as Shaik NABISAB S/O Shaik PEERASAB. Now, my correct name is called as **HAKEEM NABISA** S/O HAKEEM PEERASAB R/o. D.No. 9/555-A, Uppara street, Gooty, Anantapur District, A.P, 515401 , FOR ALL PURPOSES

04ATP13_04ATP13.qxd 13-11-2023 PM 11:30 Page 1

సీఎంకు మేవా కృతజ్ఞతలు - ఆల్ మేవా బలోపేతమే లక్ష్యం

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

సోమవారం అనంతపురంలోని ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్ (ఆల్‌మేవా) కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆల్ రాష్ట్ర సహాధ్యక్షులు ముఖ్య అతిథిగా వై.ఫకృద్దీన్ పాల్గొన్నారు. సమావేశానికి ముందు జిల్లా అధ్యక్షులు షేక్షావలి ప్రధాన కార్యదర్శి ఫరూక్ అహ్మద్‌లు సమావేశంలో మాట్లాడుతూ.. మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రస్థాయిలో ఘనంగా వేడుకలను నిర్వహించి ఉర్దూ అకాడమీ కమిటీ ద్వారా ఎంపికైన ముస్లిం మైనార్టీలకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు, కవులు, రచయితలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు, నగదు పురస్కారాలను అందజేయడం, ముస్లిం, క్రిస్టియన్‌ల వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం మంజూరు, ఎస్సీ, ఎస్టీ బీసీలకు సమాన గౌరవంతో అర్హులైన ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం పట్ల ముఖ్యమంత్రికి మేవా ప్రత్యేకంగా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసింది. అనంతరం ఉమ్మడి జిల్లాలో సంఘం పటిష్ట తకు కృషి చేయాలని కోరారు. అనంతపురం, పుట్టపర్తి జిల్లాలో బలోపేతం చేయడమే లక్ష్యమని తెలిపారు. ముఖ్యమంత్రి ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, ఫారసి సమాజానికి చెందిన ఉద్యోగులను ఆల్ మైనార్టీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోషియేషన్‌లో చేర్పించేందుకు సభ్యత నమోదు కార్యరకమాన్ని సత్వరమే చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. రాష్ట్ర సహాధ్యక్షులు ఫకృద్దీన్ మాట్లాడుతూ.. రానున్న మాసం డిసెంబర్ 25న నూతనంగా ఏర్పాటు కానున్న రాష్ట్ర స్థాయి సంఘం ఎన్నిక లకు సంబంధించి అన్ని విధ్ధాలా సంసిద్ధులు కావాలని కోరారు. మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ మేవా నాయకులు మక్బుల్, జీలాన్, అష్రఫ్ అలీ, ఇక్బాల్, దౌలా, బాషా, రఫి, వలి, డేవిడ్, రసూల్, అన్వర్, మహ్మద్ అలీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆల్ మేవా నేతలు

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం సమ్మెలోకి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

సమగ్ర శిక్ష కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఉద్యోగులు సోమవారం నగరంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా చైర్మన్ కె.విజయ్ అధ్యక్ష వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర చైర్మన్ ఎం.బాలకాశి హాజరై మాట్లాడుతూ.. విద్యాశాఖ పరిధిలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ప్రాజెక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశ్య పూర్వకంగానే నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. పిఆర్‌సి అమలు చేయకుండా నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకపోవడం దుర్మార్గమన్నారు. మినిమం ఆఫ్ టైం స్కేల్‌పై జీవోలు మీద జీవోలు ఇచ్చి అమలు చేయడం లేదన్నారు. ఉద్యోగుల మధ్య విభేదాలు విభజన సృష్టించే విధానాలు అమలు చేస్తున్నారన్నారు. తక్కువ జీతాలు ఇచ్చే విధానాలు అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల కంటే ముందు కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేస్తామని చెప్పి అన్ని విధానాలు కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉవారి కుటుంబాలను కూడా ఆదుకుంటామని చెప్పి ఒక్క సమస్య కూడా శాశ్వత పరిష్కారం చూపలేదన్నారు. మా సమస్యలు పరిష్కారం కాకపోతే డిసెంబర్ నెలలో సమ్మెలోకి వెళ్తున్నామని ఈ ప్రభుత్వానికి తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దివాకర్, ఈశ్వర్, దాధు, మనోహర్, మస్తాన్, మల్లికార్జున, భాగ్యలక్ష్మి, ప్రభావతి, రాజేశ్వరి, శ్రీదేవి, నాగరత్న, నాగముని, జయమ్మ, పద్మావతి, మల్లేశ్వరి తదితర సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న దృశ్యం

బస్సును ఢీ కొట్టిన బైకు యువకులు

- హుటాహుటిన ఘటన స్థలాన్ని చేరుకున్న ఎస్సై సత్యనారాయణ - కుమ్మరి తేజ ప్రవీణ్ అక్కడికక్కడే మృతి - ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న హరి అనే యువకుడు

కూడేరు, నవంబర్ 13 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రం సమీపంలోని శివారెడ్డి గార్డెన్ జాతీయ రహదారిపై అనంతపురం నుంచి ఉరవకొండ వెళ్తున్న ఆర్టిసి బస్సును పెన్నోబిళం నుంచి అనంతపురం వస్తున్న కుమ్మరి తేజ ప్రవీణ్ (23), హరినాథ్‌రెడ్డి (22) నూతన వాహనాన్ని కొనుగోలు చేసుకుని ఇద్దరు నాయకులు సోమవారం పెన్నోబిళం లక్ష్మినరసిస్వామి దేవాలయంలో హోండా పైన్ బైకుకు పూజ చేసుకుని తిరిగి అనంతపురం వస్తుండగా కూడేరు ముద్దలాపురం మధ్యలో జాతీయ రహదారిపై ఉరవకొండ వైపు వస్తున్న ఆర్టిసి బస్సును బైకులో ఎదురుగా వెళ్లి అతివేగంతో బస్సును ఢీ కొనడంతో కమ్మర తేజ ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందగా, హరినాథ్‌రెడ్డి అనే యువకుడు కొన ఊపిరితో కొట్టుమిట్టాడుతుండగా కూడేరు పోలీసులు అంబులెన్స్‌ను అనంతపురం ప్రభుత్వాసుపత్రి మెరుగైన చికిత్స కోసం పంపించడం జరిగింది. కమ్మరితేజ, ప్రవీణ్ వారి తల్లిదండ్రులకు సమాచారం అందజేయడంతో ఘటనా స్థలానికి చేరుకుని కన్నీరు మున్నేరు పర్వతమయ్యారు. కుటుంబాన్ని పోషించేవాడని కియా ఫ్యాక్టరీలో కన్నీటి పర్యంతంతో వారి బాధను అక్కడ చేరుకున్న ప్రజలను కలిచివేసింది. జరిగిన రోడ్డు ప్రమాద సంఘటనపై ఎస్ఐ సత్యనారాయణ కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

ప్రమాద దృశ్యాలు

యువనేత ప్రణయ్‌రెడ్డి ఆదేశాల మేరకు విలేకరులకు స్వీట్లు పంపిణీ

- వైస్ ఎంపిపి దేవా పంపిణీ

కూడేరు, నవంబర్ 13 ప్రభాతవార్త

దీపావళి పండుగ సందర్భంగా కూడేరు మండలంలోని పత్రికా విలేకరులకు వైఎస్ఆర్‌సిపి జోనల్ ఇన్‌చార్జ్ యువనేత ప్రణయ్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం వైస్ ఎంపిపి దేవా స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విలేకరులు యువ నేత ప్రణయ్‌రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కూడేరు మండల వైస్ ఎంపిపి దేవా మాట్లాడుతూ.. పాత్రికేయుల సంక్షేమం పట్ల వైసీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో అక్రిడిటేషన్ కలిగిన పాత్రికేయులకు మూడు సెంట్ల స్థలం ఇచ్చేందుకు నిర్ణయించారన్నారు. అలాగే మునుముందు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు పాత్రికేయులకు అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుముఖంగా ఉన్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, యువనేత ప్రణయ్‌రెడ్డిలు పాత్రికేయులను సొంత సోదరులుగా భావిస్తూ వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నారన్నారు. పాత్రికేయులు కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైస్ ఎంపిపి దేవా కోరారు.

విలేకరులకు స్వీట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

నగరంలోని 20వ డివిజన్‌లో ఓటర్ వెరిఫికేషన్ పూర్తి

బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యాలు

అనంతపురం అర్బన్, నవంబర్ 13 ప్రభాతవార్త

.తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ మ ఆజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆధ్వర్యంలో వారి సూచనలు మేరకు సోమవారం 20వ డివిజన్‌లో బాబుషూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ, ఓటర్ వెరిఫికేషన్ అండ్ బాబుతోనేను.. ప్రోగ్రాంలో ఓటర్ వెరిఫికేషన్ పూర్తి చేయడం జరిగిందని డాక్టర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ పిఎం.లక్ష్మిప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ తమ ఓటుని సరిచూసుకోవాలని కోరారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఓటర్ లిస్టులో తమ పేరు లేకున్నా లేదా లిస్టు పొరపాట్లు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

నేడు టిడిపి జనసేన సమన్వయ కమిటీ సమావేశం

అనంతపురం అర్బన్,

నవంబర్ 13 ప్రభాతవార్త

నగరంలోని శ్రీ సెవెన్ ఫంక్షన్ హాల్ (గుత్తి రోడ్)లో నిర్వహించే టిడిపి, జనసేన సమన్వయ కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలని అనంతపురం మాజీ శాసనసభ్యులు అర్బన్ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 ఇంతకు జరిగే సమావేశానికి తెదేపా, జనసేన సమన్వయ కమిటీ సభ్యులు, మాజీ కార్పోరేటర్లు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, యూనిట్ ఇన్‌చార్జ్‌లు, క్లస్టర్ పరిశీలకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు హాజరు కావాలన్నారు.

వైకుంఠం ప్రభాకర్ చౌదరి

నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఈ నెల 14వ తేది నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ ఎల్ ఎం. ఉమామోహన్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 14 వ తేది నుంచి 20వ తేది వరకు జిల్లా కేంద్ర గ్రంథాలయం, జిల్లాలోని ప్రతి మండలంలోని శాఖ గ్రంథాలయాలలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వారం రోజులు పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సాహిత్య-సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాలలో పుర ప్రముఖులు, విద్యార్థిని-విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని ఈ వారోత్సవాలు విజయవంతం చేయాలని కోరారు.

నేటి నుండి గ్రంథాలయ శాఖ వారోత్సవాలు

బుక్కరాయసముద్రం నవంబర్ 13 ప్రభాతవార్త

నేటి నుండి గ్రంథాలయ శాఖ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని బుక్కరాయసముద్రం మండల గ్రంథాలయశాఖ అదికారి విజయభాస్కర్ నేడు ఒకప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ నవంబర్ 14 తేది నుండి 20వరకు గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగ నిర్వహించడం జరుగుతుందన్నారు.రోజువారి కార్యక్రమాలు ఈ విదంగా ఉన్నాయి.14న గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం అవుతాయన్నారు.15న పుస్తక ప్రదర్శన ఏర్పాటు,16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుట,17 పాఠశాల విద్యార్థుని విద్యార్థులకు వ్యాసరచన,క్రీడల పోటీలు,19 దిశా చటం చర్చ,20న డిజిటల్ గ్రంథాలయాల పై అవగాహన కల్పించుట,విజేతలకు బహుమతి ప్రధానం చేయడనని తెలిజేశారు. మండల ప్రజలు ఈ వారోత్సవాల్లో పాల్గొన్ని కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు.

వైసీపీ రూరల్ కన్వీనర్ నారాయణరెడ్డిని పరామర్శించిన నాయకగణం

పామిడి,

నవంబర్ 13 ప్రభాతవార్త

ద్విచక్రవాహనం స్కిడై ప్రమాదంలో గాయపడ్డ వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డిని సోమవారం ఆపార్టీ నాయకగణం పరామర్శించింది. ప్రమాదంలో గాయపడ్డ వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి చికిత్స పొందిన అనంతరం గుంతకల్లులోని వారి బందువుల ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఏడిసిసి బ్యాంకు మాజీ చైర్మెన్ పామిడి వీరాంజనేయులు, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లాల రమణారెడ్డి, నాయకులు బైపిరెడ్డి, ఆర్. సి.వెంకట్రామిరెడ్డి, పసుల నాగరాజు, దాసరికృష్ణ, నాగేశ్వర్‌రావు, రమేష్‌రెడ్డి, మునీంద్ర, పెద్దిరెడ్డి, ఆదినారాయణ, జయరాం, అంజి, మోహన్‌రెడ్డి, నల్లప్పలు పాళ్యం నారాయణరెడ్డిని పరామర్శించి ప్రమాదం ఎలా జరిగిందని అడిగి తెలుసుకుంటూ ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

పాళ్యం నారాయణరెడ్డిని పరామర్శిస్తున్న వైసీపీ నాయకగణం

ఇలాంటి వ్యక్తులు ప్రజా క్షేత్రంలో ఉండాలి

అనంతపురం న్యూటౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ప్రజాకవి, బహుజన సామాజిక వేత్త, అంబెడ్కర్‌రిస్టు, దాసరి ఆదినారాయణ సన్మానించారు. సందర్భంగా జిల్లా అధ్యక్షులు కటిక జయరాం మాట్లాడుతూ.. దళిత, బహుజన వర్గాల కోసం తన జీవితం ధారపోసిన ఆదినారాయణని సన్మా నించడం కోసం మన అందరి బాధ్యత అన్నారు. పేద వర్గాల కోసం తన గొంతుకతో మార్పు తీసుకొచ్చిన ఘనత ఆదినారాయణకి దక్కుతుంది అన్నారు. ఇలాంటి వ్యక్తులు ప్రజాక్షేత్ర ంలో ఉండాలనా న్నారు. తెలంగాణాలో అనేక మంది ప్రజా నాయకులకు గుర్తిం పునిచ్చి చట్ట సభలకు పంపించారని ఆంధ్రప్రదేశ్‌లో అనేక మంచి కళాకారులు ఉన్నారని ఎటువంటి వారిని గుర్తిం చాలని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సి.పాల్, ఆర్థిక కార్యదర్శి యం.లక్ష్మినారాయణ, ఈసి మెంబర్ శాంతిముని, రామన్న, నరసింహులు, అంజి, రంగనాయకులు, కుళ్లాయప్ప, వేణుగోపాల్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

ఆదినారాయణను సన్మానిస్తున్న దృశ్యం

ఈ నెల 15న జరిగే సిపిఎం భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 13,ప్రభాతవార్త

అనంతపురం నగరం కృష్ణ కళామందిరం నుండి సప్తగిరి సర్కిల్,శ్రీకంఠం సర్కిల్,ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా రెడ్ షర్టు వాలంటీర్లు కవాతును సిపిఎం పార్టీ జిల్లా కమిటీ నిర్వహించింది.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బాలరంగయ్య,ఓ.నల్లప్ప,ఎస్.నాగేంద్ర కుమార్,జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి,ఎం.నాగమణి, వై.వెంకటనారాయణ,నగర నాయకులు ప్రకాష్ రెడ్డి,బాలకృష్ణ, నరసిం హారెడ్డి,పరమేష్,సిద్ధు, శివా,వరలక్ష్మి, ఎటిఎం నాగరాజు, ముత్తు, నాగేంద్ర,గిరి,చంద్ర,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి కోసం, సమాంగ్రాబివృద్ధి ప్రణాళికను రూపొందించి ప్రజలను చైతన్యం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రజా రక్షణ భేరి బస్సు యాత్రలను నిర్వహించామని, సమగ్రాభివృద్ధి కోసం మేధావులతో సెమినార్లను నిర్వహించి ప్రజా ప్రణాళికను రూపొందించామని గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని తరగతులను ప్రజలను చైతన్యం చేస్తూ ఈ నెల 15వ తేదిన భారీ బహిరంగ సభను విజయవాడలో నిర్వహిస్తున్నామని ఈ భహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పాలిట్ బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు,రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీని వాసరావు,రాష్ట్ర కార్చవర్గ సభ్యులు,నాయకులు పాల్గొంటారన్నారు.ఈ భహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

అనంత ప్రీమాయర్ లీగ్ రాప్తాడు(ఏఎస్‌వీ) జట్లు గెలిచాయి

- కె.మధు ఆచారి,ఏడిసిఏ సెక్రటరీ

అనంతపురం క్లాక్‌టవర్,నవంబర్ 13,ప్రభాతవార్త

అనంత ప్రీమియర్ లీగ్ రాప్తాడు (ఏఎస్‌వీ) బాలుర,బాలికల జట్లు రెండూ తమ ప్రత్యర్తులపై మ్యాచ్‌లు గెలుపొందాయి.ఆది,సోమ వారాల్లో మ్యాచ్‌లు జరిగాయి.గుత్తి రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో ఆదివారం రాప్తాడు వర్సస్ గుత్తి టిమ్‌ల మధ్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచి గుత్తి బ్యాటింగ్ ఎంచుకుంది.టుత్తి 14.1 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 43 పరుగులు చేశారు.మాన్విత ఐదు వికెట్లు తీసింది.రాప్తాడు 3.3 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 44 పరుగులు చేశారు.రాప్తాడు 10 వికెట్ల తేడాతో గెలిచింది.సోమవారం ఆర్డిటీ హాకీ గ్రౌండ్ నందు రాప్తాడు వర్సస్ టిసిఏ మధ్య మ్యాచ్ జగిగింది.రాప్తాడు టాస్ గెలచి బ్యాటింగ్ ఎంచుకుంది.40 ఓవర్లలో 6 వికెట్లు నష్టపోయి 306 పరుగులు చేశారు.ఆర్.సాథ్విక్ 131 బంతుల్లో 187 పరుటులు చేశాడు.పణి కుమార్ 84 పరుగులు చేశాడు. టిసిఏ బౌలర్ తన్మయ్ కార్తిక్ రెడ్డి 3 వికెట్లే తీశాడు.టిసిఏ (తపోవనం క్రికెట్ ఆకాడమి) 36.2 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 211 పరుగులు చేశారు.తన్మయ్ కార్తిక్ రెడ్డి 79 బంతుల్లో 84 పరుగులు,జి.కౌశిక్ 26 పరుగులు చేశారు.రాప్తాడు బౌలర్లు అమీర్ 4 వికెట్లు, ఫణి 2 వికెట్లు తీశారు. రాప్తాడు 95 పరుగుల తేడాతో విజయం సాధించింది.ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి,కోచ్‌లు ప్రవీణ్,శివకుమార్,తాహిర్‌లు మ్యాచ్‌లను చూశారు.వచ్చే ఆదివారం మ్యాచ్‌లు కోనసాగుతాయి.

మన్వీత

ఆర్.సాథ్విక్

ఆమీర్

నేటి నుండి కార్తీక మాసం సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు

బుక్కరాయసముద్రం నవంబర్ 13 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని ముసలమ్మకట్ట సమీపంలో ఉన్న శ్రీ కాశీ విశాలాక్షి సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం లో కార్తీక మాసం సందర్భంగ ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు దేవాలయం ప్రధాన స్వామిజీ శ్రీ అన్నామలైస్వామీజీ ఒక ప్రకటనలలో తెలిపారు.ఈ సందర్భంగ ఆయన మాట్లడుతూ కోరిన కోరికలు తీర్చి కొంగుబంగారమై వెలసియున్న శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారికి 44వ అన్నాభిషేకం ప్రత్యేకంగా కార్తీక శుద్ధ పౌర్ణమి రోజు అనగా 27 సోమవారం నిర్వహించడం జరుగును.స్వామి వారికి ప్రత్యేక పూజలు జరుపబడును. పూజాకార్యక్రమాల వివరాలు ఉదయం గణపతిపూజ 4.30నిమిషాల నుండి,5గంటల వరకు,కలశపూజ 5గంటల నుండి 5.30, సర్వాభిషేకం 5.30 నుండి 7.30వరకు, అన్నాభిషేకం ఉదయం 9.45 నుండి 10.30వరకు,అన్నాభిషేకం దర్శనం ఉదయం 11.గంటలనుండి 11.30వరకు,తీర్థప్రసాదములు మధ్యాహ్నం 12.30నుండి ప్రారంభం,ఉదయం 10.30 లకు శ్రీవారికి మహామంగళహారతి, సప్తహారతి,నక్షత్రహారతి, పంచరత్న దీపం జరుగును.సోమవారం సోమ వతి అమావాస్య సందర్భగ శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామిని శ్రీ కాలికామాత సమేత వీరభద్రస్వామి అలంకరణలో శ్రీ కాశీవిశాలాక్షి అమ్మవారు శ్రీ దుర్గామాత అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు.భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారిని దర్శంచుకొని తీర్థ ప్రసాదాలు సీకరించారు.

ప్రత్యేక అలంకరణలో శ్రీ కాశీవిశ్వేశ్వరుడు

శ్రీ దుర్గామాత అలంకరణలో శ్రీ కాశీ విశాలాక్షి అమ్మవారు

నేటి నుండి 70వ అఖిల భారత సహకార వారోత్సవాలు

అనంతపురం ఓల్డ్‌టౌన్, నవంబర్ 13 ప్రభాతవార్త

అఖిల భారత 70వ సహకార వారోత్సవాలు ఈ నెల 14 నుండి 20వతేదీ వరకు నిర్వహించనున్నట్లు సహకార కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. భారత జాతీయ సహకార యూనియన్, న్యూఢిల్లీ ఆదేశానుసారం దేశవ్యాప్తంగా అన్ని సహకార సంస్థల్లో ఈ సహకార వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం భారత దేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనలో సహకార సంఘాల పాత్ర సహకార రంగంలో సాధించిన విజయాలను అందరికి తెలియచేయడం, భవిష్యత్తులో సహకార రంగంలో చేపట్టాల్సిన కార్యక్రమాలు ఉద్దేశ్యం, ప్రణాళికలు తయారు చేయడం ఈ సహకార వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యమన్నారు.

ఇందులో భాగంగా అనంత పురం, సత్య సాయి జిల్లా సహకార అధికారులు ప్రభాకర్‌రెడ్డి, కృష్ణానాయక్ నిర్ణయించిన మేరకు ఆయా జిల్లాల సబ్ డివిజనల్ అధికారులు పర్యవేణక్షలో శిక్షణా కేంద్రం సిబ్బంది అనంతపురం జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సిఇటిజి రాంప్రసాద్ ఇతర సహకార సంఘాల ఆధ్వర్యంలో రోజువారి అంశాలపై వివిధ సహకార సంఘాల్లో సహకార వారోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హించాలని, ఆయా జిల్లా సహకార అధికారులు పిలుపునిచ్చారు. ఈ నెల 14న సహకార సంఘాల్లో ఇటీవల పరిణామాలు, 15న వర్ణపదేతర సహకార సంఘాల యొక్క పునరుజ్జీవన, ఆర్థిక చేరిక, 16న సహకార సంఘాల డిజిటలైజేషన్ కొరకు సాంకేతికతను స్వీకరించడం, అప్‌డేట్ చేయడం, 17న అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో సహకార సంస్థల కొరకు వ్యాపారాన్ని సులభతరం చేయడం, 18న పబ్లిక్ ప్రైవేట్ రంగాల్లో సహకార భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, 19న మహిళలు, యువత, బలహీన వర్గాల కొరకు సహకార సంఘాలు, 20న సహకార విద్య, శిక్షణ యొక్క పునరుద్ధరణ చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయా జిల్లాల్లోని అన్ని సహకార బ్యాంకులు, సహకార సంఘాలు, సహకార సంస్థలు, ఆయా పాలకవర్గసభ్యులు, సభ్యులు, సహకారశాఖ అధికారులు, శిక్షణా కేంద్రం సిబ్బంది వారోత్సవాల్లో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. 14న అనంతపురం ఎడిసిసి బ్యాంకు ప్రధాన కార్యాలయంలో పతాకావిష్కరణ వివిధ డిపాజిట్ సేకరణ మహోత్సవ కార్యక్రమం ప్రారంభం వుంటాయన్నారు. ఈ కార్యక్రమానికి అనంతపురం, సత్యసాయి జిల్లాల సహకార అధికారులు, నాబార్డ్ అధికారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొంటారని ఆయన తెలిపారు.

బళ్లారి జిల్లాలో రూ.560 కోట్ల కరవు పరిహారం

- రాష్ట్ర ప్రభుత్వానికి మంజూరుకై నివేదిక..... ; జిల్లా మంత్రి బి.నాగేంద్ర

బళ్లారి, నవంబర్13, ప్రభాతవార్త; జిల్లాలోని ఐదు తాలూకాల్లో వివిధ చోట్ల పర్యటించి కరవు పరిస్థితిని పరిశీలించిన జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర జిల్లాలో మొత్తం 82 శాతం పంటలు వర్షాలు కురవకపోవడం వల్ల హానీకి గురైనట్లు, పంటల నష్టంతోపాటు కరవు పరిహార చర్యలకు జిల్లా కు మొత్తం రూ.560 కోట్లతో నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి పంపుతున్నట్లు చెప్పారు. జిల్లాధికారి కార్యాలయంలో జిల్లా కరవు పరిస్థితిపై ఏర్పాటు చేసిన పత్రికా గోష్టిలో మాట్లాడారు.

ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రుల సూచన మేరకు జిల్లాలోని అన్ని తాలూకాల్లో కరవు పరిస్థితి అంచనావేసి ఈనెల 15వ తేదీలోగా తుది నివేదిక సమర్పించాలని ఆదేశించారని, ఈ నేపథ్యంలో కరవు పరిస్థితి వీక్షించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 63,765 హెక్టార్ల భూమి సాగుబడి క్షేత్రంగా ఉన్నట